# వేతన సవరణ పై డిపిఈ నుండి డిఓటి కి వచ్చిన జవాబు

వేతన సవరణ పై 20.3.2018 న డిఓటి పంపించిన లెటరుకు డీపీఈ 18.4.2018 న జవాబు ఇచ్చింది. నష్టాలు వస్తే వేతన సవరణ లేదని క్యాబినెట్ చేసిన నిర్ణయానికి అనుగుణముగా తాము 03.08.2018న ఆర్డర్సు ఇచ్చామని, కాబట్టి ఈ నిబంధననుండి మినహాయించి వేతన సవరణ చేయాలంటే అందుకు కేబినెట్ అనుమతించాలని, కాబట్టి ఈ విషయాన్ని పరిశీలించి డిఓటి యే తగు చర్య తీసుకోవాలని అన్నది. మన ఐక్య పోరాటం వలన వేతన సవరణ కుదరదని చెప్పిన డిఓటి నుండి వేతన సవరణకు అనుమతించాలనే ప్రతిపాదనను డీపీఈ కి పంపించేలా చేయగలిగాము. డిపిఈ ఇచ్చిన జవాబు ప్రకారం తదుపరి చర్యను తీసుకోవాల్సింది డిఓటి యే.

బిఎస్ఎన్ఎల్ ను "ఆర్థిక స్థోమత" నిబంధననుండి మినహాయించి వేతన సవరణ చేసేందుకు అనుగుణముగా తగు ప్రతిపాదనతో కేబినెట్ నోట్ తయారు చేసి దానిని అవసరమయితే న్యాయ మంత్రిత్వ శాఖక, ఆర్థిక మంత్రిత్వ శాఖ తదితరాల ఆమోదం తో ఫైనలైజ్ చేసి ఆ తరువాత కేబినెట్ ఆమోదానికి పంపించాలి. ఇది డిఓటి బాధ్యత. ఈ కేబినెట్ నోట్ ను కేబినెట్ ఆమోదిస్తే వేతన సవరణ జరుగుతుంది. కానీ ఇది అంత తేలికగా జరిగేది కాదు. ప్రతి అడుగుకి ఆటంకాలు సృష్టించే పని లో ప్రభుత్వ యంత్రాంగం వుంటుంది. దీనిని అధిగమించేందుకు డిఓటి అధికారులతో ఇతర శాఖల అధికారులతో చర్చించి సరైన ప్రతిపాదన తో కేబినెట్ నోట్ తయారయ్యేలా చూడాలి. దానిని కేబినెట్ ఆమోదించేలా చూడాలి. అవసరమయిన సందర్భాలలో ఐక్య పోరాటానికి మనము సిద్ధముగా వుండాలి.

**బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్**